

నన్ను చంపేందుకే చెవిరెడ్డి కుట్ర

డిశ్చార్జ్ అనంతరం మీడియాతో పులివర్తి నాని

ప్రజాశక్తి - తిరుపతి, రామచంద్రాపురం: ఓటమి భయంతోనే, తనను చంపేందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనపై హత్యాయత్నం చేశారని చంద్రగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పులివర్తి నాని పేర్కొన్నారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ గేట్ ఎదుట మంగళవారం మధ్యాహ్నం వైసిపి నాయకులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 'చంపేయండిరా.. బై ఎలక్షన్స్ వస్తాయి' అంటూ వైసిపి మూక తనపై హత్యాయత్నానికి పాల్పడిందన్నారు. గన్మెన్ ధరణి లేకుంటే కచ్చితంగా తనను చంపేసే వారిని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవీఎంలకు సీల్ వెయ్యలేదని, వీటిపై ఈసీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. ఓటమిని భరించలేని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇలా తన అనుచరులతో హత్యాయత్నం చేయించడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. తనపై దాడికి పాల్పడ్డ నిందితులంతా పుదుచేరిలో చెవిరెడ్డి ఆశ్రయం కల్పించాలని విమర్శించారు.

అంతకు మునుపు తమకు న్యాయం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున పులివర్తి సుధారెడ్డి తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. వందలాది మంది కార్యకర్తలు తిరుచానూరుకు వస్తున్న నేపథ్యంలో సుధారెడ్డిని ముందస్తుగా తిరుచానూరు పోలీసులు అదుపులోకి తీసుకొని సాయంత్రం విడిచిపెట్టారు. అయితే జిల్లా ఎస్పీ, పోలీసు యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారని సుధారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. హత్యాయత్నానికి పాల్పడి ఒక్కరోజు గడిచిన, 30మంది నిందితులకు సంబంధించిన వీడియో ఫుటేజీ అందించినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

హత్య రాజకీయాలు మంచి సంస్కృతి కాదు: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

తిరుపతి సిటీ: తిరుపతి లాంటి ఆధ్యాత్మిక విజ్ఞానాలయం ఉన్న ప్రాంతంలో ఇలాంటి హత్యారాజకీయ సంస్కృతి మంచిది కాదని, చంద్రగిరి నియోజకవర్గ పులివర్తి నానిపై ముందస్తు పథకం ప్రకారమే హత్య చేయడానికి పూనుకున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆరోపించారు. బుధవారం పులివర్తి నానినీ ఆయన నివాస గృహంలో కలిసి పరామర్శించారు. నారాయణ మాట్లాడుతూ ఆ ప్రాంతంలో ఈవీఎంలు దాల్చిన స్ట్రాంగ్ రూమ్ ఉన్నా.. అక్కడ ఎలాంటి భద్రతా సౌకర్యాలు లేకపోవడం అత్యంత దారుణమన్నారు. ఈవీఎంలు ఎత్తుకెళ్లి ఉంటే ఏంటి పరిస్థితిని ప్రశ్నించారు. ఇలాంటి హత్యా రాజకీయాలను ఎవరు ప్రోత్సహించకూడదని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, చిన్నం పెంచలయ్య, కె.రాధాకృష్ణ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పులివర్తి నాని, గన్మెన్ ధరణి



పరామర్శిస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

నానీని పరామర్శించిన సుధీర్

శ్రీకాళహస్తి: చంద్రగిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానీని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. తిరుపతి పద్మావతి మహిళా యూనివర్సిటీలోని కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలనకు మంగళవారం వెళ్లిన పులివర్తి నానీపై వైసీపీ కార్యకర్తలు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో గాయపడ్డ నానీ తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతుండగా సుధీర్ రెడ్డి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైసీపీ నాయకుల అరాచకాలకు త్వరలో గెలుపుతోనే బుద్ధి చెబుదామని నానికి సుధీర్ రెడ్డి ధైర్యం చెప్పారు.

నానిని పరామర్శించిన ఎంపీ అభ్యర్థి

చిత్తూరు అర్బన్: వైసీపీ మూకల దాడిలో గాయపడిన టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు బుధవారం తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి మురళిమోహన్, చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు సీఆర్ రాజన్, టిడిపి సీనియర్ నేత చంద్ర ప్రకాష్, మాజీ మేయర్ హేమలత ఉన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో స్ట్రాంగ్ రూమ్ పరిశీలనకు మంగళవారం వెళ్ళిన పులివర్తి నానిపై విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆయన గాయపడి అపస్మారక స్థితికి చేరుకోవడంతో నానిని స్విమ్స్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో అక్కడ చికిత్స పొందుతున్న ఆయనను ప్రముఖులు పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో దాడిని వారు ముక్తకంఠంతో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు హేయమైన చర్యగా పేర్కొన్నారు. పోలీసుల వైఫల్యం వల్లే ఈ దాడి జరిగిందని దాడికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం

ఎస్పి కృష్ణ కాంత్ పాటిల్

తిరుపతి మహిళా యూనివర్సిటీ ఎదుట టిడిపి అభ్యర్థి పులివర్తి నాని పై జరిగిన దాడికి సంబంధించిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసినట్లు తిరుపతి ఎస్పీ కృష్ణ కాంత్ పాటిల్ పేర్కొన్నారు. పులివర్తి సుధా రెడ్డి, గన్‌మెన్ ధరణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. త్వరలోనే నిందితులందరినీ అరెస్ట్ చేస్తామన్నారు. తిరుపతిలో శాంతిభద్రతల నేపథ్యంలో 144 సెక్షన్‌లో అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సందర్భంలో జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తిరుపతి జిల్లాలో సిఆర్‌పిసి 144ను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కల్పించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఉద్ఘాటించారు.

స్విమ్స్‌లో నాని ని పరామర్శిస్తున్న ఎంపి అభ్యర్థి దుగ్గమళ్ల ప్రసాద్ రావు, మాజీ మంత్రి అమరనాథ రెడ్డి

ఎన్నికల విధుల్లో

ఉపాధ్యాయుడికి అస్వస్థత

- చికిత్స పొందుతూ కోమాలోకి..
- పరిస్థితి విషమం
- పట్టించుకోని ఎన్నికల సంఘం
- ఈసీ తీరుపై యూటీఎఫ్ ఆగ్రహం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి, బుచ్చినాయుడు కండ్రిగ

నెల్లూరు ఆసుపత్రిలో ఐసియూలో సుమన్

సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరైన సుమన్ రావు అనే ఉపాధ్యాయుడు తీవ్ర అస్వస్థకు గురై ఆస్పత్రి పాలయ్యాడు. సకాలంలో మెరుగైన వైద్యం అందక కోమాలోకి వెళ్లాడు.. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం చిన్నయ్యగుంట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సుమన్ రావును ఎన్నికల విధులు నిమిత్తం గూడూరు నియోజకవర్గంలోని చెందోడు గ్రామం పోలింగ్ స్టేషన్ నెంబర్ 176కు ఈనెల 12వ తేదీన పంపారు. ఆరోజు రాత్రి ఆరోగ్యపరంగా సుమన్ రావు ఇబ్బంది పడుతూ ఉండడంతో ఆ విషయం పీఓకి తెలియజేశారు. అయినా పట్టించుకోకపోవడంతో 13వ తేదీ ఉదయం స్నానం చేసి 5గంటలకే పోలింగ్ విధులకు హాజరయ్యారు. అయితే ఉదయం 8 గంటల సమయంలో టిఫిన్ చేసి తిరిగి విధుల్లోకి వెళ్ళగా తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. దీంతో అక్కడే ఉన్న ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు, గ్యాస్ట్రిక్ టాబ్లెట్ ఇచ్చి ప్రథమ చికిత్స చేశారు. అయినా సుమన్ ఆరోగ్యం కుదుట పడకపోవడంతో కోట ప్రాథమికఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. ఈ సమయంలో సుమన్ వెంట ఏఒక్కరిని సహాయకులుగా పంపకపోవడం గమనార్హం. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమన్ చికిత్స పొందుతూ కోమాలోకి చేరుకున్నాడు. వైద్యులు సిపిఆర్ చేసి ఆయనకు ఆక్సిజన్ అందడం లేదని గుర్తించి వెంటనే మెరుగైనవైద్యం కోసం తరలించాలని సూచించారు. దీంతో సుమన్‌ను నెల్లూరు అపోలో హాస్పిటల్‌కి తరలించారు. ప్రస్తుతం అక్కడ ఆయనకు ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఎన్నికల విధులకు హాజరైన శ్రీకాళహస్తి ప్రాంత ఉపాధ్యాయుడికి ప్రాణాపాయం తలెత్తినా కూడా ఎన్నికల అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కనీసం సుమన్ రావు ఆరోగ్య పరిస్థితి పై గానీ, ఆ ఘటనపై కానీ ఎన్నికల అధికారులు కనీస ప్రకటన చేయకపోవడంపై శ్రీకాళహస్తి యూటీఎఫ్ నాయకులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. వెంటనే సుమన్ రావు కోలుకునేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను ఈసీ అందజేయాలని డిమాండ్ చేశారు.

తిరుమల రెండవ ఘాట్‌లో చిరుత

సిసి కెమెరాలో రికార్డ్

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో మరోసారి చిరుత కలకలం సృష్టించింది. శ్రీవారి దర్శనానికి తిరుపతి నుంచి తిరుమల వెళ్ళే భక్తులకు ఘాట్ రోడ్డుమీద చిరుత కనిపించింది. బుధవారం తెల్లవారు జామున తిరుమలకు కొందరు భక్తులు కారులో వెళున్న సమయంలో ఆ కారుకు చిరుత పులి అడ్డుగా వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించిన దశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. దీంతో భక్తుల్లో భయాందోళనలు గురై ఫారెస్ట్ అధికారులకు, విజిలెన్స్ సిబ్బందికి భక్తులు సమాచారం అందించారు.

రెసిడెన్షియల్ డిగ్రీ -24 ప్రవేశ పరీక్షలో

ఎస్‌వి జూనియర్ కళాశాల విద్యార్థుల హవా

ప్రజాశక్తి- తిరుపతి సిటీ, క్యాంపస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కొరకు నిర్వహించిన ప్రవేశపరీక్షలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌వి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. బిఎస్‌సి (ఎమ్.ఎస్.సి.ఎస్) విభాగంలో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును బి.రాజశేఖర్, 2వ ర్యాంకును యు.పవన్ కుమార్, 7వ ర్యాంకును సి.గౌరీ శంకర్, 8వ ర్యాంకును విజయకుమార్, మిగిలిన వారు 9, 13, 21, 27, 33 ర్యాంకులతో మొత్తం ఎనిమిది మంది విద్యార్థులు, అలాగే బిఏ గ్రూప్‌లో ఎల్.గంగాధర్ 2వ ర్యాంకును, వి.లారెన్స్ 7వ ర్యాంకును. బి.కామ్. గ్రూప్‌లో జి.హేమంత్ కుమార్ 21వ ర్యాంకును సాధించి ప్రతిభ కనబరిచారు. వీరిని ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు, అధ్యాపకులు అభినందించారు.

ఏపీఆర్ జెసిలో శ్రీశివాని విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా వెలువడిన ఏపీఆర్ జెసి ఎంట్రన్స్ ఫలితాలలో శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ ప్రగతి సేవాసంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ శ్రీ శివాని స్టడీ సర్కిల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. మహీన్ రాష్ట్రస్థాయిలో 213వ ర్యాంక్, తనూష్ 364, సింధు 583, సుజిత్ 2147 ప్రియ 2527, కుశల్ వర్ధన్ 2945వ ర్యాంక్ సాధించారు. అనంతరం విద్యార్థులను ఘనంగా సన్మానించారు. స్టడీసర్కిల్ కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, కమలాకర్ శ్రీహరి పాల్గొన్నారు.

శ్రీ సిటీలో జపాన్ పరిశ్రమల ప్రతినిధులు

ప్రజాశక్తి- సత్యవేడు: నూతనంగా నియమితులైన చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ తకాహషి మునియో బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి, ప్రత్యేకతల గురించి సమగ్రమైన ప్రదర్శన ఇచ్చారు. అనంతరం, శ్రీసిటీలోని జపనీస్ పరిశ్రమల అసోసియేషన్ సభ్యులతో కాన్సుల్ జనరల్ సమావేశమై చర్చించారు. ఇసుజు, ఐసన్, టీహెచ్‌కె పరిశ్రమలను సందర్శించి, అక్కడ పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా టిడిపి నగర ప్రధానకార్యదర్శి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం రుయా ఆస్పత్రి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆరణి శ్రీనివాసులు పాల్గొని స్వయంగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఆరణి శ్రీనివాసులు మరిన్ని జన్మదినాలు ఇదేరీతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తిరుపతి ప్రజలు మంచికి పట్టం కట్టారని ఆయన తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆరణి శ్రీనివాసులు పని చేస్తారన్న నమ్మకం ఉందనిఆనంద్ గౌడ్ అన్నారు. టిడిపి కంకణాల రజనీకాంత్ నాయుడు, ఆర్ పి శ్రీనివాసులు, సుబ్బా యాదవ్, అక్కినపల్లి లక్ష్మయ్య, రుద్రకోటి సదాశివం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర : టీటీడీ ఛైర్మన్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రాజకీయ విభేధాలు పక్కన బెట్టి మనమందరం గంగమ్మ జాతరను గొప్పగా నిర్వహించుకుందామని టీటీడీ ఛైర్మన్ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం స్థానికంగా 15 మండపాల్లో గంగమ్మ విగ్రహాలను ప్రతిష్టించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడిగా గంగమ్మ జాతర చేసుకుందామని, సాక్షాత్తు తిరుమల నంబి, అనంతాళ్వార్ల అమత హస్తాలతో పునర్నిమితమైన దేవాలయం ఇది అని అన్నారు. భారతదేశంలో జాతర ఉత్సవాలు నిర్వహించే సంస్కతి తిరుపతి నుంచే ప్రారంభమైంది అని చెప్పారు.

బైరాగి వేషాలతో అలరించిన చిన్నారులు

మొన్నటి వరకూ ఎన్నికల ప్రచారాలతో మోతెక్కిన తిరుపతి నగర వీధులు.. ఇప్పటి నుంచి ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. రాష్ట్రంలో జరిగే ప్రముఖ జాతరల్లో తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరకు ఎంతో విశిష్టత ఉంది. బుధవారం ఉదయం చిన్నారులు బైరాగి వేషంలో నగరంలో సందడి చేశారు. తాతయ్య గుంట గంగమ్మ ఆలయానికి వచ్చి గంగమ్మను దర్శించుకున్నారు. ఆలయం వద్ద బైరాగి వేషాలతో సందడిగా నెలకొంది. భక్తులు తమ శరీరానికి తెల్లటి రంగు పేస్ట్ (నామ్ కొమ్ము) పూసుకుని, "రెల్ల కాయ" పండ్లతో చేసిన దండను ధరిస్తారు. భక్తులు తమ చేతులలో వేప ఆకులను పట్టుకుని వేపఆకులతో నడుముకు కట్టుకుంటారు. ప్రజలు కాలినడకన ఆలయానికి చేరుకుంటారు, అమ్మవారి దర్శనం తర్వాత ఆలయం వద్ద ఆ వేప ఆకులు, రెల్లకాయ మాలలను అక్కడ వదిలివేస్తారు. జాతర సందర్భంగా ఆలయ అధికారులు విస్తత ఏర్పాట్లు చేశారు. టీటీడీ, మున్సిపల్ కార్పొరేషన్, తుడా ఆరోగ్యశాఖతోపాటు విద్యుత్ శాఖ సిబ్బంది సేవలు అందిస్తున్నారు.

తిరుపతి ప్రజలు చల్లగా ఉండాలని కోరుకున్నా.. ఆరణి శ్రీనివాసులు

తిరుపతి ప్రశాంతంగా ఉండాలని గంగమ్మ తల్లిని కోరుకున్నట్లు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తెలిపారు. గంగమ్మ తల్లి దీవెనెలను ప్రతి ఒక్కరిపైనా మెండుగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన చెప్పారు. ఆరణి శ్రీనివాసులు తన జన్మదినం సందర్భంగా గంగమ్మ తల్లిని సతీసమేతంగా బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ పూజారి ఆరణి దంపతుల పేరిట అర్చన చేసి దీవెనలు అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కారణంగా జాతర ఆలస్యమైనా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటుండటం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తిరుపతి మహర్దశ మారాలని గంగమ్మను కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి ఆరణి శ్రీనివాసులు దర్శించుకున్నారు. తెలుగుదేశం, జనసేన, బిజేపి నాయకులు కార్యకర్తలు మధ్యాహ్నం ఆరణి శ్రీనివాసులు ఇంటికి చేరి ఆయనకు శుభాంకాంక్షులు తెలిపారు. పలువురు నాయకులు భారీ కేకులు తెచ్చి ఆయన చేత కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం: కమిషనర్ అదితి సింగ్

శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర జరిగే అన్ని రోజుల్లో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని సౌకర్యాలను, ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులకు గంగమ్మ జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ నిర్వహణ కోసం ఆలయ పరిసర ప్రాంతాలు, చుట్టుపక్కల పారిశుధ్యం మెరుగు కోసం చర్యలు చేపట్టాలని, బ్లీచింగ్ చల్లించాలని, డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయించాలని, అదేవిధంగా మెడికల్ క్యాంప్, అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయించాలని మున్సిపల్ కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్ యువ అన్వేష్ రెడ్డికి, అదేవిధంగా శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతిలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు తాగునీరు ఏర్పాట్లకు, చక్కటి నిర్వహణకు కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్ ప్రత్యేకచర్యలు చేపట్టాలన్నారు. ఆలయం వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని, స్ట్రీట్ లైట్లు అన్ని వెలిగేలా చూడాలని ఎలక్ట్రికల్ ఇంజనీర్లు సుబ్బరామయ్య, నరేంద్రలను ఆదేశించారు. అలాగే ఆలయం దగ్గర ముందు జాగ్రత్తల కోసం అగ్నినిరోధక చర్యల కోసం ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ ఫైర్ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనాథ్ రెడ్డిలకు తగు సూచనలు జారీ చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఇబ్బందులు కల్గించే ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, బాలసుబ్రమణ్యంలకు ఆదేశాలు జారీ చేశారు. జాతర ముగింపు రోజు 21వ తేది మంగళవారం ప్రత్యేక చర్యలు తీసుకొని అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వేసవి సంస్కృత శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్: జాతీయ సంస్కత విశ్వవిద్యాలయంలో సంస్కత భారతీ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారులకు, పెద్దలకు, సామాజికులకు ఉచిత వేసవి సంస్కత శిక్షణ శిబిర ఉద్ఘాటన కార్యక్రమాన్ని బుధవారం చెలికాని అన్నారావు సభాభవనంలో ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వపు సంస్కత భారతి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ దోర్బల ప్రభాకర శర్మ విచ్చేసి, ప్రతిఒక్కరూ కూడా సంస్కతాన్ని సరళంగాను, స్పష్టంగాను అధ్యయనం చేసి, సంస్కతంలో ఉన్న విలువలను తెలుసుకుని తద్వారా సామాజిక, నైతిక విలువలు కలిగి ముందుకు వెళ్లాలని అన్నారు. సంస్కతభాష ఔన్నత్యాన్ని అందరికీ చాటి చెప్పడానికి ప్రత్యేకించి, చిన్నప్పటినుంచే సంస్కతం బోధించాలనే లక్ష్యంతో ముందు వెళున్నామని అందువల్ల అందరూ సంస్కతాన్ని నేర్చుకుని, సంస్కత జ్ఞానాన్ని పొందాలని సూచించారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జిఎస్ఆర్ కష్ణమూర్తి మాట్లాడుతూ బాల్యదశ నుంచే సంస్కత భాష పైన అభిరుచిని కల్పిస్తూ, తద్వారా సంస్కతంలో చదవడం, రాయడం మొదలైనటువంటి విషయాలను ఆట, పాటలతో చక్కగా చిన్నారులకు నేర్పడం కొరకు బాలానంద కార్యక్రమం, సంస్కత సంభాషణ శిబిరం ఈ రెండూ వేసవికాలంలో ఉచితంగా విద్యార్థులకు విశ్వవిద్యాలయం తరఫున నేర్పించడం జరుగుతుందని వివరించారు. శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేణు దీక్షిత్ మాట్లాడుతూ సంస్కతం ఎంతో గొప్ప భాషని, అందులో అనేక గొప్పగొప్ప అంశాలు ఉన్నాయని వాటిని అధ్యయనం చేయాలని వివరించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్‌జె.రమాశ్రీ సంస్కత సంభాషణ శిబిరం అవసరాన్ని వివరించారు. అనంతరం పోస్టర్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ సాంస్క్రిట్ లాంగ్వేజ్ ప్రమోషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎల్.సీతారాంశర్మ, సంస్కత భారతీ ప్రముఖులు డాక్టర్ ఎంజి.నందన రావు, డాక్టర్ కుమార్ బాగే వాడిమత్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు భద్రత కల్పించండి

పోలీసులకు యూనియన్ నాయకుల వినతి

ఏఎస్పికి గాయాలను చూపుతున్న జర్నలిస్టులు

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే తాము నేడున్న పరిస్థితుల్లో నిబద్ధతగా జర్నలిస్టు విధులను నిర్వహించలేకపోతున్నామని, కొందరు ప్రజాప్రతినిధులు జర్నలిస్టులను టార్గెట్ చేసుకొని మాట్లాడడం, బెదిరింపులకు దిగడం, మంగళవారం శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ వద్ద జరిగిన హింసాత్మక ఘటనను చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై పోలీసులు లాఠీచార్జీ చేసి విధులకు అడ్డు తగలడం పట్ల జర్నలిస్టు సంఘాలకు చెందిన నాయకులు పోలీసులకు వినతి ఇచ్చారు. బుధవారం అలిపిరి పోలీస్ స్టేషన్లో ఏఎస్పి కులశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజాప్రతినిధుల అక్రమ చుట్టాలను పత్రికల ద్వారా బయటపెట్టినందుకు బహిరంగ బెదిరింపులే కాకుండా ఇళ్ల వద్దకు రెక్కీ పంపిస్తున్నారని ఏఎస్పి ఎదుట వాపోయారు. మంగళవారం సిఆర్పిఎఫ్ బలగాలు అలిపిరి సిఐ రామచంద్రారెడ్డి సూచనలతోనే మీడియా ప్రతినిధులు, కెమెరామెన్లపై లాఠీలతో కొట్టారని, ఆ గాయాలను ఏఎస్పికి చూపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా విధులు నిర్వహించే జర్నలిస్టులకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

144 సెక్షన్‌ను అతిక్రమిస్తే చర్యలు: డిఎస్‌పి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి సూర్యనారాయణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు సబ్ డివిజన్‌లో 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరైనా నిరసనలు, ర్యాలీలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు డిఎస్‌పి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని గడియార స్తంభం వద్ద బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముగిసినా 144 సెక్షన్ అమలులో వుందన్నారు. ఎక్కడైనా సభలు, సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలంటే పోలీస్ అనుమతి తీసు కోవాలన్నారు. చిల్లకూరులో ఎన్నికల రోజు చోటు చేసుకున్న ఘర్షణపై ఇప్పటికే విచారణ చేస్తున్నామని ఘర్షణకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో సిఐలు పాపారావు , రవి కిరణ్ పాల్గొన్నారు.

పులివర్తి నానిపై దాడికి ఖండన

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం): చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై మహిళా విశ్వవిద్యాలయం వద్ద చోటుచేసుకున్న హత్యాయత్నం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ నాయకుడు చిన్నరెడ్డెప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటమి భయంతో ప్రత్యర్థి అభ్యర్థిపై ఇలాంటి దురాగతానికి పాల్పడడం పట్ల ప్రజలు రాజకీయ నాయకులను చీదరించుకునే పరిస్థితులు కల్పిస్తాయన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సరైన భద్రత ఏర్పాట్లు లేకపోవడం కారణంగానే ఈ ఘటన జరగడానికి పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఎస్ఓఎస్‌ఎఫ్ఎస్ సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ కాళహస్తి, ఏర్పేడు తదితర మండలాల నుంచి దాదాపు 80 మంది మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తి జీవితంలో కుటుంబం ప్రాముఖ్యతను , వ్యక్తిత్వ వికాసంలో కుటుంబ పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓఎస్ ఎఫ్ఎస్‌సి లోకేష్, ఇన్‌ఛార్జి సత్యనారాయణ , సిబ్బంది మునిరత్నం, జీనత్, ఆనిమేటర్లు పాల్గొన్నారు.

సత్యవేడులో గంగ జాతర ప్రారంభం

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడులో గంగ జాతర చాటింపు బుధవారం ఉదయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా గంగ మిట్ట వద్ద ప్రత్యేక కలిశాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. తప్పెట్లతో ప్రధాన వీధుల్లో చాటింపు వేశారు. మహిళలు అంబళ్లను తీసుకొచ్చి గంగమిట్ట వద్ద ఏర్పాటు చేసిన పాత్రలో పోశారు. అనంతరం గ్రామ పొలిమేరలో ఉన్న సత్యవేడు సదవాలమ్మ ఆలయం వద్ద పొంగళు నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. సత్యవేడు గంగ జాతర వేడుకలు ఈనెల 29వ తేదీ నుంచి రెండు రోజుల పాటు వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి తొలి చాటింపు బుధవారం నిర్వహించారు.

దశరధాచారి పుట్టినరోజు వేడుకలు

టిడిపి నాయకులు దశరధాచారికి కేక్ తినిపిస్తున్న అభిమానులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గుమ్మిడి పూడి దశరధాచారి జన్మదిన వేడుకలు బుధవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాసన సభ ఎన్నికల్లో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపు కోసం తన శాయశక్తులా కృషి చేసినందుకు దశరధాచారిని ప్రత్యేకంగా అభినందించారు. డా యంఉమేష్ రావు, మిన్నల్ రవి, నెమళ్ళూరు బుజ్జి, సుబ్బయ్య, నివేదిత మోరె పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవాలి: సర్పంచ్

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలం యండి పుత్తూరులో సర్పంచ్ మోహన్ ప్రియ ఆధ్వర్యంలో సచివాలయం లో గ్రామస్తులకు గైకో సైలేటెడ్ హిమోగ్లోబిన్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ ప్రియ మాట్లాడుతూ టెస్టుల ద్వారా మూడు నెలల లోపే రక్తంలోని చక్కర స్థాయిలు తెలుసుకోవచ్చని ద్వారా మధుమేహ వ్యాధిని అదుపులో నియంత్రంచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సూపర్వైజర్ సుబ్రమణ్యం, ఎమ్మెల్ హెచ్‌పీలు దివ్య, రోహిత, లహరి, ఏఎన్ఎం లలిత, ఆశా కార్యకర్త సునీత పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో కానరాని వైద్యసేవలు!

- వైద్యాధికారుల పర్యవేక్షణ లోపం - వైద్యసేవలు అందక వెనుతిరుగుతున్న రోగులు

ప్రజాశక్తి - సత్యవేడు:

తిరుపతి జిల్లాలోని వరదయ్య పాలెం మండలంలోని చిన్న పాండూరులో కోటి ఎనభై లక్షల రూపాయల ప్రభుత్వ వ్యయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భవన ప్రారం భంలో కొద్ది కాలం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందాయి. కానీ ప్రస్తుతం పరిస్థితి దారుణంగా మారింది. సాయం త్రం ఆరు గంటలు అయితే వైద్య సిబ్బంది ఎవరూ అందు బాటులో వుండడం లేదు. వైద్య సేవలు అందించే వారు లేక, అధికారుల అలసత్వం కారణంగా ఆస్పత్రి నిర్వాహణ అస్తవ్యస్తంగా మారింది. రాత్రి వేళల్లో పేద రోగులు వైద్యం కోసం ఆస్పత్రికి చేరుకుని, చూసిన తర్వాత చేసేది ఏమి లేక ఆర్ఎంపి డాక్టర్ల వద్దకు వెనుతిరుగుతున్నారు. మండలం లోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రోగులు ఈ ఆస్పత్రికి వైద్యం నిమిత్తం వస్తుంటారు. కాని వారికి సరైన వైద్య సేవలు అందడంలేదు.

వైద్యాధికారుల పర్యవేక్షణ లోపం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిఎంఅండ్‌హెచ్‌వో శ్రీహరి ఇటు వైపు తిరిగి చూసిన దాఖలాలు ఇప్పటి వరకు లేవు. గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు మెరుగుపరచాలని నిరు పేద రోగులు వేడుకుంటున్నారు.

సత్యవేడులో గెలుపుపై ఎవరి ధీమా వారిది..

ఆశల ఊహల్లో అభ్యర్థులు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: ఎన్నికల ప్రక్రియలో అతి కీలకమైన పోలింగ్ ఘట్టం సోమవారం ముగిసింది. ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. కౌంటింగ్ ఘట్టం మిగిలి ఉండడంతో బరిలో ఉన్న అభ్యర్థులకు గెలుపు ఓటములపై ముచ్చెమటలు పడుతున్నాయి. రాష్ట్ర సరిహద్దు నియోజకవర్గమైన సత్యవేడులో టీడీపీ, వైసీపీ మధ్యే తీవ్ర పోటీ నెలకొంది. మంగళవారం పోలింగ్ వివరాలను అధికారికంగా అందడంతో వాటిని ముందేసుకుని లెక్కలు కడుతున్నారు. పోలింగ్ సరళిపై ఆయా పార్టీ నేతలు , కార్యకర్తలతో ఆరా తీస్తున్నారు. నియోజకవర్గంలో తమకు ఎక్కడ ఎక్కువ ఓట్లు పడ్డాయి? ఎక్కడ తక్కువపడ్డాయి? అనే వివరాలను విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెప్పించుకుంటున్నారు. దీని ఆధారంగా తమ గెలుపు అవకాశాలు ఎలా ఉన్నాయనే విషయంలో అంచనాలు వేస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్ సర్వేలు టీడీపీకి అనుకూలంగానే ఉన్నాయని, గెలుపు ఖాయమనే ధీమాతో టీడీపీ నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నియోజక వర్గంలో పోలింగ్ సరళి సైతం అలాగే ఉందని రాజకీయ విశ్లేషకులు కూడా భావిస్తున్నారు. దీంతో టీడీపీలో జోష్ కనబడుతోంది. కాగా క్రాస్ ఓటింగ్‌పై ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రధానంగా నియోజకవర్గంలో అధికార పార్టీ ఓట్లు భారీగా చీలినట్లు తెలుస్తోంది. టీడీపీ తరఫున ఎమ్మెల్యే ఆదిమూలం, వైసీపీ తరఫున రాజేష్ బరిలో ఉన్న విషయం తెలిసిందే. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి ఆదిమూలం పై మళ్లుతోందని, దీంతో ఓట్లన్నీ గంపగుత్తగా తమకే పడతా యని వైసీపీ భావిస్తోంది. కానీ ఎంపీ ఓటింగ్ విషయంలో జరిగిన క్రాస్ ఓటింగ్ టీడీపీ అభ్యర్థికి లాభం చేకూర్చేలా ఉందన్న చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా గతంలో టిడిపి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన జెడి రాజశేఖర్ ఈసారి కూడా టిడిపి రెబెల్ అభ్యర్థిగా పోటీలో నిలబడటం అభ్యర్థి ఆది మూలంకు కాస్త ఇబ్బందే.. స్వతంత్ర అభ్యర్థి యాతాటి రమేష్ బాబు కూడా పోటీలో ఉండడం టిడిపి అభ్యర్థికి ఇబ్బంది కరంగా మారింది. ఈ ఇద్దరూ టిడిపి ఓట్లు మాత్రమే తమ వైపునకు తిప్పుకున్నారు. జూన్ 4వ తేదీ నిర్వహించే కౌంటింగ్‌లో ఏ పార్టీ విజయం సాధిస్తుందో వేచి చూస్తున్న ప్రజలు నాయకులు కన్నా ఎక్కువ ఆలోచనలో పడ్డారు. ఇటు అధికార పార్టీయా? ఇటు ప్రతిపక్ష పార్టీయా? లేదంటే స్వతంత్ర అభ్యర్థులా..? జూన్ నాలుగో తేదీ ఫలితం తేల్చాల్సి వుంది. అప్పటి వరకు నియోజకవర్గపు ప్రజలు వేచి చూడాల్సిందే..

చంద్రగిరి రాజకీయాలకు చెవిరెడ్డి మరక: నరసింహయాదవ్

మాట్లాడుతున్న టిడిపి నాయకులు నరసింహయాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంచి చరిత్ర కలిగిన చంద్రగిరిలో రాజకీయాలకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హత్యా రాజకీయాలకు తెరలేపి మరకలు అంటించారని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్ అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా చంద్రగిరి నియోజక వర్గంలో అధికార దాహంతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుట్ర రాజకీయాల్లో చేస్తూ ఏకంగా ప్రత్యర్థి అభ్యర్థిని అంతమొందించాలని ఆలోచన చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎన్నికల్లో కీలక ఘట్టమైన ఈవీఎంల భద్రతకు అధికారులు ప్రాధాన్య త కల్పించకుండా ఈవీఎం లను భద్రపరిచే స్ట్రాంగ్ రూములు పరిశీలించడానికి వెళ్లిన టిడిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై, ఆయన వ్యక్తిగత గన్‌మ్యాన్‌పై మారణాయుధాలతో దాడి చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఈ ఘటనపై పార్లమెంట్ అధ్యక్షుడి హోదాలో కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి, డీజీపీకి లేఖ రాశానన్నారు. ఇంత జరుగుతున్న హింసాత్మక ఘటనలను చిత్రీకరించడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులు, విలేకరులపై కూడా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పోలీసు అధికారి ఆదేశాలతో సిఆర్పిఎఫ్ బలగాలు లాఠీలతో తెగబడడం, గాయపరచడం మంచి పద్ధతి కాదన్నారు. జర్నలిస్టులపై లాఠిఛార్జి దారుణమన్నారు. నాని ఘటనలో గాయపడిన గన్మెన్ ధరణి విషయంలో పోలీస్ అసోసియేషన్ స్పందిం చాలన్నారు. జర్నలిస్టుల విషయంలో పోలీసులు స్పందించి వారికి స్వేచ్ఛాయుత వాతావరణంలో విధులు నిర్వహించుకునే లాగా పరిస్థితులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో బీసీ నేత జగన్నాథం, మనోహరాచారి, రామారావు, లోకేష్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట మండలం శ్రీ బొమ్మరాజపురం పంచాయతీలో ఉషోదయ వాకర్ అసోసియేషన్ (ఛార్టర్ నెం: 598) డిస్టిక్ 302)పుత్తూరు వారి ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ తిరుపతి ద్వారా శ్రీ బొమ్మరాజపురం పంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 25 మందిని ఆపరేషన్‌కి సిద్ధం చేశారు. 150 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, వాకర్స్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కోనేటి రవి రాజు, అధ్యక్షులు బి బాబు, కోశాధికారి, ఇ లోకనాథ నాయుడు, హాస్పిట ల్ డాక్టర్ బి బాలకృష్ణ , పిఆర్ఓ వేంకటేష్ టెక్నీషియన్ కృష్ణ పాల్గొన్నారు.

సజ్జల ప్రెస్‌మీట్ తర్వాతే అరాచక దాడులు: రవినాయుడు

మాట్లాడుతున్న తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విలేకరుల సమావేశం అనంతరమే రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి సానుభూతిపరులపై, టిడిపి నాయకుల ఇళ్లపై ఇష్టానుసారం దాడులు జరుగుతున్నాయని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు పేర్కొన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ 'ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నామా? బీహార్‌లో ఉన్నామా?' అని ప్రశ్నించారు. ఎన్నడూ లేని విధంగా హత్యా రాజకీయాలు తెరమీదకు తీసుకొస్తున్నారని, ప్రత్యర్థి అభ్యర్థులను చంపేస్తా మనే ఆలోచన చాలా ప్రమాదకరమైందని దీనిపై ఎన్నికల సంఘం, డిజిపి, గవర్నర్ తక్షణమే స్పందించి లా అండ్ ఆర్డర్ ను అదుపు చేయాలని కోరారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వద్ద స్ట్రాంగ్ రూమ్ వద్దకు మారణాయుధాలతో అధికార పార్టీకి సంబంధించిన నాయకులు ఎలా ప్రవేశించారని ప్రశ్నించారు. పులివర్తి నానిని అంతమొందించాలని కుట్రతో మారణా యుధాలతో స్ట్రాంగ్ రూమ్ ఆవరణ లోకి వైసీపీ గూండాలు ప్రవేశం చారని, చంద్రగిరి రిటర్నింగ్ అధికారిపై తమకు అనుమా నాలు ఉన్నాయన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి విలేకరులను బెదిరిస్తూ వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్రగ్స్, గంజాయిపై చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, తోట వాసు, రంజిత్ కుమార్, రఫీ, గోపి, సంతోష్, పవన్, నాగరాజు, గణేష్, సురేష్, శివ పాల్గొన్నారు.

డాక్టర్ రవి రాజుకు ఘన సన్మానం

డాక్టర్ రవిరాజు దంపతులను సన్మానిస్తున్న సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చిత్తూరు జిల్లా ఉప వైద్య అధికారి డాక్టర్ రవి రాజు జన్మదినం పట్టణంలోని స్థానిక షిరిడి సాయిబాబా నిత్య అన్నదానం సేవా మందిరం సౌజన్యంతో బుధవారం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రవి రాజు దంపతులు జన్మదిన కేక్‌ను కట్ చేసి వారి దంపతులకు శాలువా కప్పి పూల మాలవేసి సాయిబాబా చిత్రపటాలు ఆలయ నిర్వాహకులు రవిరాజుకు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వుంటూ అనేక మందికి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి, హాస్పిటల్ సిబ్బంది శివయ్య, శ్రీధర్ రాజు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.300కు పెంచాలి

మాట్లాడుతున్న అంబుడ్స్ పర్సన్ రాసా రాయుడు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: ఉపాధి హామీ కూలీలకు ఇచ్చే రోజు కూలిని రూ.300కు పెంచాలని తిరుపతి జిల్లా అంబుడ్స్ పర్సన్ రాసారాయుడు పేర్కొన్నారు. మండలం లోని బుధవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఎపిఓ భానుప్రియ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరుపతి జిల్లా అంబుడ్స్ పర్సన్ రాసారాయుడు హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలను పెంచాలని వారికి పనులు ఎక్కువగా కల్పించాలని వారి రోజువారి వేతనం 300 రూపాయలకు తగ్గకుండా పని చూపించాలని వారు ఆదేశిం చారు. అంతే కాకుండా ఎండ తీవ్రతను బట్టి ఉపాధి కూలీల ఫీల్డ్ అసిస్టెంట్లు వారికి తాగునీరు, ఉండడానికి నీడ సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ఎండ ఉన్నచోట కాకుండా చల్లటి ప్రదేశాలలో వారికి పని కల్పించాలని సూచించారు. ఉదయం 6 గంటలకే ఫీల్డ్‌పై ఫీల్డ్ అసిస్టెంట్లు వెళ్లి వారికి కావలసిన పరికరాలు అందించాలని సూచించారు. దగ్గరుండి వారికి సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఉపాధి కూలీలకు ఏపీవో అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: ఉపాధి కూలీలకు విరివిరిగా పనులు కల్పించాలని డ్వామా పీడీ డ్వామా పీడీ సివి శ్రీనివాస్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఏర్పేడు మండలంలోని రావిళ్ల వారి కండ్రిగ, పెనుగడ్డం పంచాయతీల్లో నిర్వహిస్తున్న పార్కులేషన్ పాండ్, ఫారం పాండ్ పూడిక తీత పనులను డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ బుధవారం ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్రమవుతున్నందు వల్ల ఉదయం 6 గంటలకు పని మొదలుపెట్టి కొలతల ప్రకారం పనిచేసి 10 గంటల కల్లా పని విడిచి పెట్టాలని, పని వద్ద తాగునీరు, నీడ, గ్రామంలోని ఏఎన్ఎంల సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స పెట్టే వంటివి పని ప్రదేశంలో ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండేందుకు రైతుల పొలాలలో ఫారం పాండ్లను తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని సూచించారు. రైతులకు ఇస్తున్న పళ్ల, పూల తోటలు, నిమ్మ చెట్లు, మామిడి, జీడి మామిడి, బత్తాయి, నాటు జామ, తైవాన్ జామ, తదితర తోటలను మూడు సంవత్సరాల ఉపాధి హామీ ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమాధికారి అవిలాల దేవరి, సిడిసిఎల్ ఆర్‌సి చంద్రశేఖర రాజు, జూనియర్ ఇంజనీర్ పాండజా బాలాజీ రావు, రావిల్లా వారి కండ్రిగ ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్ చంద్రయ్య పాల్గొన్నారు.

సీఐతో చర్చిస్తున్న అంబేద్కర్ వాసులు

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి- వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లావెంకటగిరి పట్టణంలోని క్రాస్ రోడ్ శ్మశాన వాటిక ఎదురుగా ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని బుధవారం అంబేద్కర్ వాదులు డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన ఘటన మూడు రోజులు కావస్తున్నా ఎలాంటి స్పందన లేకపోవడంతో ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలు, ఎస్టీపై బీసీ , మైనారిటీలు ఆందోళనకు గురవుతున్నారని త్వరగా నిందితులను పట్టుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు అన్ని వర్గాల నుండి స్వచ్ఛందంగా చేపట్టే అవకాశాలు లేక పోలేదని వెంకటగిరి సిఐ సంగమేశ్వరరావుకు అంబేద్కర్ వారసులు మేధావులు తెలిపారు. ఎంతో కాలంగా ఈ వెంకటగిరి ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తమ మనోభావాలు దెబ్బతీసే విధంగా ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారిని గుర్తించడానికి డాగ్ స్క్వాడ్ ను, నెట్వర్క్ ను, సి సి పుటేజ్ లను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా నిందితులను అరెస్ట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దంపిల్ల రామకృష్ణ, గోపాల్ ఏడిపిఎస్, పెద్దయ్య, పెనుబోకు వేణు, రాంప్రసాద్, గోపాల్, శ్రీనివాసులు, రంజాన్ ధనంజయ, జాషువా, నారి సురేష్, శంకరయ్య పాల్గొన్నారు.

పులివర్తి నానిని పరామర్శించిన ఆదిమూలం

పులివర్తి నానిని పరామర్శిస్తున్న కోనేటి ఆదిమూలం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: వైసిపి దుండగుల దౌర్జన్యం లో గాయపడి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, ఉమ్మడి అభ్యర్థి పులవర్తి నానిని సత్యవేడు ఎమ్మెల్యే టిడిపి కూటమి అభ్యర్థి కోనేటి ఆదిమూ లం బుధవారం పరామ ర్శించారు. ఆయన ఆరో గ్యం గురించి అడిగి తెలు సు కున్నారు. అనంతరం అన్ని విధాల ఆయనకి తోడుంటానని తెలిపారు.

రామచంద్రాపురం: శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఆవరణలో మంగళవారం సాయంత్రం వైసిపి రౌడీ మూకలు చేసిన దాడిలో గాయపడిన చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) ని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు, సినీ యాక్టర్ శివాజీ బుధవారం రాత్రి రఘునాథ రిసార్ట్స్ లోని పులివర్తి నాని ఇంటి వద్ద పరామర్శించారు. వైసిపి నాయకుల చేసిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. పులివర్తి నాని కుటుంబ సభ్యులు పులివర్తి వినిల్, పులివర్తి సుధా రెడ్డిలను పరామర్శించి అధైర్యపడవద్దని... మేము అండగా ఉంటామంటూ ధైర్యం ఇచ్చారు.

మధుకు పెద్దిరెడ్డి ఆశీస్సులు

మధుసూదన్ రెడ్డికి కేక్ తినిపిస్తున్న పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆశీర్వదించి రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం జరిగాయి. ఎన్నికల నేపథ్యంలో ఆయన పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు నిరాడంబరంగా నిర్వహించారు. జూన్ 4న విజయాన్ని మధుసూదన్ రెడ్డికి కానుకగా ఇస్తామని కార్యకర్తలు తెలిపారు. పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు మధుసూదన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వారం రోజులుగా పనిచేయని ఎస్‌బిఐ ఏటిఎం వినియోగదారుల అవస్థలు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ:

మండలంలోని ఎస్‌బిఐ ఏటీఎం గత వారం రోజులుగా పనిచేయక లబ్ధిదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలోని శ్రీ సిటీ అపాచీ, ఇంకా అనేక కంపెనీలు ఉన్నాయి. ఆ కంపెనీల్లో వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారు బ్యాంకుకు వెళ్లి వారి జీతాలు తీసుకోవడానికి సమయం లేక సెలవు రోజైన ఆదివారం ఏటీఎంను ఆశ్రయిస్తున్నారు. అయితే ఏటీఎం వారం రోజులుగా పని చేయకపోవడంతో ఈఎంఐలు, చీటీలు, విద్యార్థులకు ఫీజులు వంటివి కట్టడానికి నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో 28 పంచాయతీలు ఉండగా 28 పంచాయతీల వారు ఒక్కో ఇంటికి ఇద్దరు లేక ముగ్గురు పనిచేస్తున్నారు. వాళ్లు నెల అంతా కష్టపడి జీతం తీసుకునే సమయానికి ఏటీఎంలు పనిచేయక నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేమని స్టేట్ బ్యాంకు అధికారని ప్రశ్నించగా 'ఇదిగో రేపు చేస్తాం..ఎల్లుండి చేస్తాం ..' అని కాలం వెళ్లదీస్తున్నారని, ఇకనైనా బ్యాంకు పై అధికారులు స్పందించి ఏటీఎం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. 24 గంటలూ తెరిచి వుంచా ల్సిన ఏటీఎంను మూత వేయడం సరికా దని పలు వురు పేర్కొం టున్నారు. ఒకవేళ తెలిసి నా అది బ్యాంకు సిబ్బంది పొరపా టు వల్లా, లేక ఉన్నత అధికా రులు పొరపాటు వల్లా పనిచే యడం లేదని మండల ప్రజ లు, కార్మికులు, కర్షకులు ప్రశ్నిస్తున్నారు.

మహారాజశ్రీ గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P.No.13 of 2024

Karnam Varalakshmi ...Petitioner

Vs.

1. Narravula Mohan Naidu
2. Anjuru Venkatamuni,
3. Akkipalli Subrahmanyam,
4. Paluru Penchalaiah,
5. Konidela Bharathamma,
6. Dattam Arunamma,
7. Vadlapudi Kanthamma,
8. Kandala Parvathi,
9. Nukathoti Penchalaiah,
10. Chitteti Ramanaiah,
11. Pelluru Balachandra
12. Konidela Bharathamma,
13. Pullugulla Narasimhulu,
14. Durgi Madhavi,
15. Karanam Krishnamurthy,
16. Kurugonda Kousalyamma and
17. M/s. Five Star Business Finance Limited Represented by its Branch Manager, Srikalahasti. ... Respondents

జనరల్ నోటీసు

పైన పేర్కొనబడిన పిటిషనరు పై నంబరు గల పిటిషన్ నందు తనకు దివాలాదారునిగా నిర్ధారించమని పై కోర్టు వారిని కోరడమైనది. ఈ విషయమై ఎవరికేని ఎటువంటి ఆక్షేపణలు వున్నచో అట్టివారు తేది 20.06.2024న ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు నందు వ్యక్తిగతముగాగానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలియచేయవలను. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

ఇట్లు
వై. అరవింద్, M.B.A., LL.B.,
వాది తరపు న్యాయవాది, గూడూరు.

చదువులో దిట్ట..గోల్డ్ మెడల్‌తో పట్టా...

ప్రజాశక్తి - ఓజిలి :

'పిట్ట కొంచెం... కూతఘనం' అనే రీతిలో సూళ్లూరుపేట నియోజకవర్గం టీఎన్‌టియూసీ అధ్యక్షులుగా ఉన్న మంగళపూరి చందన్ కుమార్ ఫ్రాంక్లిన్ తన రెండో సోదరి చదువులో దిట్టగా ఉత్తమ ప్రతిభను కనపరుస్తూ విద్యావేత్తల వద్ద ప్రశంసలు అందుకుంటూ గోల్డ్ మెడల్‌తో పట్టాను అందుకోనున్న విద్యార్థిని పలువురుకి ఆదర్శవంతంగా నిలుస్తోంది. ఓజిలి గ్రామానికి చెందిన మంగళపూరి ప్రిస్కిల్లా విక్రమ సింహపురి యూనివర్సిటీ బయో టెక్నాలజీలో గోల్డ్ మెడల్ సాధించడం ద్వారా ఓజిలి మండలం కీర్తి ప్రతిష్టను పెంచుతూ విద్యారంగంలో కలికితురాయిగా నిలిచింది. మంగళపూరి మనోహర్ రవికుమారి దంపతుల రెండవ కుమార్తె అయిన ప్రిస్కిల్లా ఎల్‌కెజి నుండి చదువులో చురుకైన విద్యార్థినిగా ఉపాధ్యాయుల వద్ద ప్రశంసలు పొందారు. ఆమె తల్లి రవికుమారి ప్రభుత్వ ఉపాధ్యాయు రాలుగా, తండ్రి మనోహర్ పాస్టర్‌గా పనిచేసేవారు. ప్రిస్కిల్లా తన విద్యాభ్యాసాన్ని ఓజిలి మండలం కురుగొండలో ఉన్న హరి ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఎల్‌కెజీ నుండి ప్రారంభమై సెకండ్ క్లాస్ వరకు కొనసాగింది. తరువాత 3వ తరగతి నుంచి 6 వరకు నాయుడు పేట లోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూలు లోనూ, 7వ తరగతి నుంచి 10 వరకు గూడూరు లోని ప్రాస్పరో ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కొన సాగింది. చదువుల తల్లిగా పేరు ప్రఖ్యాతలు పొందిన ప్రిస్కిల్లా 2013లో 9.2 జిపిఏతో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిం ది. 2015 లో శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ లో బైపిసి గ్రూపు నుండి 91శాతం మార్కులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించింది. 2019 లో గూడూరు డిఆర్‌డబ్ల్యు మహిళ కళాశాలలో బిఎస్సి (బిబిసి) 9.06 జిపిఏతో ఉత్తీర్ణురాలైంది. 2021 లో ఎంఎస్‌సి (బయో టెక్నాలజీ) 9.83 జిపిఏ విక్రమ సింహపురి యూనివర్సిటీలో గోల్డ్ మెడలిస్టుగా రికార్డ్ పొందారు. ప్రిస్కిల్లా తండ్రి మనోహర్ అనారోగ్యంతో మృతి చెందినా కృంగిపోకుండా విద్యనభ్యసించింది. తన సోదరుడైన ఫ్రాంక్లిన్ ఆమె ప్రతిభను చూసి, మరింతగా ప్రోత్సహించాడు. బయో టెక్నాలజీలో గోల్డ్ మెడల్ రావడం మరింత ఆనందాన్ని తెచ్చి పెట్టింది. ఈ నెల 22న నిర్వహించే 8వ కాన్వొకేషన్ లో గవర్నర్ చేతుల మీదుగా ఆమె గోల్డ్ మెడల్ అందుకోనున్నారు. ప్రిస్కిల్లా కు ఎమ్మెస్సీ బయోటెక్నాలజీలో గోల్డ్ మెడల్ రావడంపై, పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

బయోటెక్నాలజీలో ఓజిలి విద్యార్థిని ప్రతిభ

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.42/2024

O.S.No.344/2021

Erugu Seethamma ...Petitioner/Defendent

Vs.

Agasthya Sravan ... Respondent/Plaintiff

ఆక్షేపన నోటీసు

To

Agasthya Sravan, S/o. Dhananjaya Reddy, R/o. Bazar Street, Guduru Mandal, Present Tirupati District.

పై నెంబరు పిటిషన్‌లో తేది : 23.12.2021న పిటిషినరు/ప్రతివాదిపై జరిగిన ఎక్స్‌పార్టీ డిక్రీని రద్దు చేయమని పిటిషన్ పెట్టి వున్నందున మీకు నోటీసు నిమిత్తం తేది :21.06.2024 వాయిదా వేసినారు. కనుక ఈ రోజు పై కోర్టులో ఉదయం:10:00 గం॥లకు మీరుగానీ, మీ తరపు వకీలుగానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
జి.దినకర్ రెడ్డి
పిటిషనరు/ప్రతివాది తరపు వకీలు, గూడూరు